


## విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి


# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

ఆదివారం | 8 మార్చి 2026 | 12 పేజీలు







# వనితా వందనం..!

## అన్ని రంగాల్లో రాణిస్తున్న జిల్లా మహిళలు

- మహిళా దేవోభవ.. 'ఆమె'కు అండగా రేవంత్ సర్కారు
- సర్కారు ప్రోత్సాహంతో ఉమ్మడి ఆదిలాబాద్ దూసుకెళ్తున్న వనితలు
- నిర్ణయాత్మక శక్తిగా మహిళామణులు
- అన్ని రంగాల్లోనూ రాణిస్తున్న అతివలు
- 'ఆమె'కు అండగా రేవంత్ సర్కారు
- ఆమె కోసం మానవీయ పథకాల అమలు
- పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం
- జాతీయ స్థాయిలో రాణిస్తున్న అడవి బిడ్డలు
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఆమె.. సమాజానికి మాతృమూర్తి. పాలనలో చైతన్య దీప్తి. అన్ని రంగాల్లో నిర్ణయాత్మక శక్తి. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ ఇప్పుడు అన్నింట్లోనూ దూసుకెళ్తున్నది. పురుషాధిపత్యాన్ని సవాల్ చేస్తూ సగౌరవంగా నిలబడుతున్నది. సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నది. రేవంత్ సర్కారు చేయూతతో అతివలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో విశేషంగా రాణిస్తున్నారు. స్థానిక సంస్థల పీఠాలను అధిష్టించి పాలనలో తమదైన ముద్ర వేస్తున్నారు. ఉన్నత కొలువులను సాధించి నిర్ణయాత్మక శక్తిగా నిలుస్తున్నారు. విద్య, వైద్య, వ్యాపార, క్రీడా రంగాల్లో సత్తా చాటుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పలువురు జాతీయ స్థాయిలో ఆదిలాబాద్ జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు రాజకీయాల్లో రాణిస్తున్నారు.



## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసమే పనిచేస్తుందని వారి అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికనందు శనివారం వ్యవసాయ యంత్రీకరణ పథకం రాయితీపై నియోజకవ ర్గంలోని ఖానాపూర్, కడెం, దాస్తురాబాద్,పెంబి, మండలం లోని 41మంది రైతులకు వ్యవసాయ యాత్రీకరణ పథకం ద్వారా వ్యవసాయం యంత్రాలు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ రంగంలో టెక్నాలజీకి సంబంధించిన యంత్రాలను పంపిణి చేయడానికి ముందుకు సాగుతుందన్నారు.క




# ప్రభుత్వ భూముల రక్షణకు ప్రత్యేక బృందాలు

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- అక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి సమీక్ష
- మౌలిక సదుపాయాల కల్పన
- 99 రోజుల ప్రణాళికలో భాగంగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలి
- అటవీ క్లియరెన్స్ విషయంలో అధికారులు వేగంగా స్పందించాలి
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతిపై ఆమె సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పంచాయతీరాజ్, రహదారులు-భవనాల శాఖల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, కల్వర్టులు, వంతెనల పనుల్లో జాప్యం చేయరాదని స్పష్టం చేశారు. ప్రతి పనిని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. అటవీ శాఖ అనుమతులతో ముడిపడి ఉన్న పనుల కోసం వెంటనే 'పరివేశ్' పోర్టల్‌లో దరఖాస్తులు సమర్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఖానాపూర్ పట్టణ పరిధిలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూముల రక్షణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సమగ్రంగా సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్కారు భూములను కబ్జా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. 99 రోజుల ప్రణాళికలో భాగంగా పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని అధికారులను కోరారు.

## గిరిజనుల విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలి




గిరిజన సంక్షేమ శాఖ ఉప విద్యాధికారికి సూచించిన నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



## స్వయంగా చీపురు పట్టి ఊడ్చిన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్

# తైంక్వాండో 'మకుటం లేని మహారాజు' ప్రవీణ్



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

క్రీడ అంటే కేవలం గెలుపోటములు మాత్రమే కాదు.. అది ఒక క్రమశిక్షణ, ఒక ఆత్మవిశ్వాసం, ఒక సామాజిక విప్లవం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత క్రీడా ముఖచిత్రం పూర్తిగా మారిపోవడమే కాకుండా, ముఖ్యంగా ఆత్మరక్షణ క్రీడ 'టైక్వాండో'లో మన రాష్ట్రం నేడు దేశానికే దిక్సూచిగా నిలుస్తోంది. ఈ అద్భుత ప్రగతి వెనుక ఉన్న నిశ్శబ్ద విప్లవకారుడు, తెలంగాణ టైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ గారు. ఒక సాధారణ క్రీడాకారుడిగా తన ప్రయాణాన్ని మొదలుపెట్టి, నేడు వేలమంది ఛాంపియన్లను తీర్చిదిద్దుతున్న 'మహా శిల్పి' ఆయనే. 33 జిల్లాల ఏకీకరణ

ఏ రంగంలోనైనా పునాది బలంగా ఉంటేనే సౌధము నిలబడుతుంది. ప్రవీణ్ గారు బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తెలంగాణలోని 33 జిల్లాలను ఒకే తాటిపైకి తెచ్చారు. కార్యాచరణే పెట్టుబడిగా గతంలో పట్టణాలకే పరిమితమైన టైక్వాండోను పల్లెపల్లెకూ చేరవేసి, ప్రతి జిల్లాలో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. క్రీడాకారుల ఎంపికలో రాజీ పడకుండా, కేవలం ప్రతిభ ప్రాతిపదికన జాతీయ, అంతర్జాతీయ వేదికలకు మన క్రీడాకారులను పంపుతూ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచారు. టెక్నాలజీతో టైక్వాండోకు 'హైటెక్' హంగులు..అంతర్జాతీయ వేదికలపై మన క్రీడాకారులు తడబడకూడదనే ఉద్దేశంతో, అధునాతన సాంకేతికతను రాష్ట్ర స్థాయిలోనే అందుబాటులోకి తెచ్చారు. వరల్డ్ టైక్వాండో ప్రమాణాలకు అనుగుణంగా ఎలక్ట్రానిక్ స్కోరింగ్ సిస్టమ్స్ ప్రవేశపెట్టి, క్రీడాకారులకు రియల్ టైం ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తున్నారు. అధునాతన శిక్షణ పద్ధతులపై కోచ్‌లకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తూ, తెలంగాణను ఒక మోడల్ 'టైక్వాండో స్టేట్'గా మార్చారు. మహిళా సాధికారత కేవలం నినాదాలకే పరిమితం కాకూడదని ప్రవీణ్ నిరూపించారు.

విద్యార్థినులకు భరోసా.. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో వేలమంది విద్యార్థినులకు ఉచితంగా శిక్షణ ఇప్పించి, వారిలో మానసిక ధైర్యాన్ని, శారీరక దృఢత్వాన్ని నింపారు. సామాజిక చైతన్యం.. టైక్వాండోను కేవలం ఒక క్రీడగా కాకుండా, ఆపదలో ఉన్నప్పుడు తమను తాము కాపాడుకునే ఒక సామాజిక ఆయుధంగా మలిచారు.

**బస్తీ నుండి బోర్డర్ వరకు.. మారుమూల ప్రతిభకు పట్టాభిషేకం.**

గిరిజన ప్రాంతాలు, వెనుకబడిన జిల్లాల పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఆయన కృషి అమోఘం. నిరుపేద క్రీడాకారులకు ఉచిత కిట్లు, స్కాలర్‌షిప్‌లు అందజేస్తూ, ఆట అందరిది – గెలుపు మనది" అనే సంకల్పాన్ని చాటారు. నేడు పతకాల పట్టికలో మెరుస్తున్న మన గ్రామీణ బిడ్డలే ఆయన విజయానికి సజీవ సాక్ష్యాలు.

**లక్ష్యం: ఒలింపిక్ స్వర్ణం – ఉపాధి మార్గం..**

క్రీడాకారులకు కేవలం పతకాలే కాదు, స్థిరమైన భవిష్యత్తు ఉండాలని ఆయన నిరంతరం శ్రమిస్తున్నారు. స్పోర్ట్స్ కోటా ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు లభించేలా చొరవ చూపుతూ, క్రీడలను ఒక గౌరవప్రదమైన కెరీర్‌గా మారుస్తున్నారు. పదవి కంటే బాధ్యతకే ప్రాధాన్యతనిస్తూ, క్రీడాకారుల సంక్షేమమే శ్వాసగా జీవిస్తున్న ప్రవీణ్ గారు నేటి యువతరానికి ఒక దిక్సూచి. ఆయన నాయకత్వంలో

- సామాన్య క్రీడాకారుడి నుంచి కింగ్ మేకర్..
- తెలంగాణ మార్షల్ ఆర్ట్స్ రంగంలో నవశకం..
- 33 జిల్లాల్లో విజయభేరి..
- 'టైక్వాండో హబ్'గా తెలంగాణ...



తెలంగాణ టైక్వాండో అంతర్జాతీయ యవనికపై త్రివర్ణ పతాకాన్ని సగర్వంగా ఎగురవేయాలని ఆశిద్దాం.



# పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడిని వీడి పరీక్షలకు సిద్ధం కావాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన మైలురాయి అని, విద్యార్థులంతా ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శనివారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా స్థానిక సరస్వతి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'లక్ష్యం' కరదీపికను ఆవిష్కరించడంతో పాటు, 'ఆల్ ఇన్ వన్' స్టడీ మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత ఏడాది పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించి, ట్రిపుల్ ఐటీ సీట్లను కూడా దక్కించుకోవడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్, డాక్టర్, ఇంజనీర్ వంటి ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి పదవ తరగతి ఫలితాలే పునాది అని, విద్యార్థుల కోసం ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. చదువును కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే తోటి స్నేహితులు లేదా ఉపాధ్యాయుల ద్వారా వెంటనే నివృత్తి చేసుకోవాలని, పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడి ఉంటే 'టెలీ మానస్' హెల్ప్‌లైన్ నంబర్ ద్వారా సహాయం పొందవచ్చని తెలిపారు. పరీక్షల మధ్య గ్యాప్ ఉన్న సమయంలో విద్యార్థులకు అందుబాటులో ఉండి సందేహాలను తీర్చాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అవసరమైతే ఇతర పాఠశాలల సబ్జెక్టు నిపుణులను విద్యార్థులకు అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ఇంచార్జి డిఈఓ రాజేశ్వర్, డిసిఈబి సెక్రటరీ గజేందర్, సెక్టోరల్ అధికారులు లక్ష్మణ్, అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బీజేపీలో చేరిన పలువురు బీఆర్ఎస్ నాయకులు

**గుడిహత్నూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులు పార్టీని వీడి బీజేపీలోకి చేరారు. శనివారం మండల కేంద్రంలోని శివ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ జాదవ్ సునీత, మాజీ ఉప సర్పంచ్ సిద్ధార్థ్ ససానే, నాయకులు జాదవ్ రమేష్, మాధవ్ కేంద్రే, ప్రహ్లాద్, సంజు మరియు దాదాపు 200 మంది యువకులను ఎంపీ నగేష్ మరియు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. మోడీ చేస్తున్న దేశ అభివృద్ధిని చూసి పార్టీలోకి చేరుతున్నామని అన్నారు. మండల నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రామ అభివృద్ధి కొరకు మోడీ అడుగుజాడల్లో నడుస్తామన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి మండలంలో జడ్పిటిసి, ఎంపిటిసి బీజేపీ అభ్యర్థులు అధికంగా గెలుపొందేలా కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరడంతో మండల కేంద్రంలో బీజేపీకి మరింత బలం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శివ కేంద్రే, నాయకులు కేంద్రే లక్ష్మణ్, వామన్ పటేల్, గణేష్ పటేల్, వాగ్మేరే శైలేందర్, జునుగురు మహేష్, ఆడే సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్

**ఉట్నూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

శనివారం ఉట్నూర్ మండలం శ్యాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నిర్మాణాల పురోగతిని పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా. పాల్గొన్న సర్పంచ్ దీపక్, ఏఈలు రాథోడ్ వంశీ, దివ్య, పంచాయతీ కార్యదర్శి ప్రతాప్ సింగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మహిళా ఉద్యోగులందరూ క్రీడల్లో పాల్గొనాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో మహిళా ఉద్యోగులందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో, కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన క్రీడ పోటీలను, శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జెండా



ఊపడం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, మహిళలందరూ ప్రతిరోజు క్రీడలను ఆడాలని పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళా ఉద్యోగులకు లెమన్ స్పూన్, క్యారం బోర్డ్, చెస్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఇంద్రవెల్లి, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్‌లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్‌గ్రేడెడ్ రెసిడెన్షియల్ జూనియర్ బాలికల కళాశాలలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ఉట్నూర్-బి టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థినులను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగిస్తూ.. విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయడమే ఈ స్పెషలిస్ట్ హెల్త్ క్యాంప్‌ల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యుల దృష్టికి తీసుకెళ్లి సరైన చికిత్స పొందాలని వివరించారు. విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదివి పదవతరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. పరీక్షల సమయంలో మొబైల్ ఫోన్ లకు విద్యార్థులు దూరంగా ఉండాలని, కష్టపడి కాకుండా ఇష్టంతో చదవి ఉన్నత స్థాయిలో స్థిరపడ్డాలన్నారు. అనంతరం పాఠశాల కిచెన్, స్టోర్ రూమ్ లను తనిఖీ చేసి రిజిస్టర్లలో వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, అదనపు వైద్యారోగ్య అధికారి మనోహర్,



కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్పెషలిస్ట్ వైద్యుల బృందం, తదితరులు పాల్గొన్నారు.



## వాసవీ ఎక్సలెన్సీ అవార్డ్ అందుకున్న పోనకల్ సర్పంచ్ జక్కు సుష్మా

**జన్నారం, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ వాసవీ ఎక్సలెన్సీ అవార్డ్ అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎస్.వి.ఎమ్ గ్రౌండ్ హోటల్ లో శుక్రవారం జరిగిన వాసవీ క్లబ్ సికింద్రాబాద్ కపుల్స్ సమావేశంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సిద్ధ వెంకట సూర్య ప్రకాష్ రావు చేతుల మీదుగా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలోఅత్యధిక మెజారిటీతో గెలుపొందిన పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ అవార్డు అందుకున్నారు.అవార్డు అందుకున్న పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ ను జిల్లా ఆర్యవైశ్య సంఘము, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సికింద్రాబాద్ కపుల్స్ అధ్యక్షుడు గోలి రమేష్ సెక్రటరీ వినోద్ పసునూరి ట్రెజరర్ రవి కొండూరి తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయానికి రూ.30 వేల విరాళం

**జన్నారం, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండల రెండ్లగూడ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణం కోసం నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షులు రితీష్ రాథోడ్ 30300/-ముప్పయి వేల మూడు వందలు విరాళంగా ఇచ్చారు ఈ సందర్భంగా రితిష్ రాథోడ్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బి జె పి మోడీ సర్కార్ ఆలయాల నిర్మాణానికి పెద్దపీట వేస్తుందని అన్నారు అలాగే అలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు



## ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు అవగాహన




**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు శనివారం, పట్టణంలోని హోటల్ మారుతి ఇన్ లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం గురించి వివరాలను లబ్ధిదారులకు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రుణాల పథకాలు అన్నిటిని అర్హులైన వారు సద్వినియోగపరుచుకొని ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేదల ఉన్నతికి ఎన్నో రకాలైన పథకాలను అమరుపరుస్తున్నాయని అన్నారు. పేద ప్రజలు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని వ్యాపారంలో ఎదిగేలా ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని చెప్పారు. ఈ పథకాల ద్వారా లబ్ధిదారులు ఉపాధి పొందడమే కాకుండా, ఇతరులకు ఉపాధి కల్పించేలా ఎదుగుతారని తెలిపారు. ప్రభుత్వాలు అందించే పథకాలకు సంబంధించి అవసరమైన మెలుకువలు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, ఎల్డీఎం రామ్ గోపాల్ పాల్గొన్నారు.

## చానాక-కోరట భూసేకరణ పనులను వేగవంతం చేయాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే పాయల్ శంకర్





**ఆదిలాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

చానాక-కోరట ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చనాక- కొరట భూ సేకరణ ప్రక్రియపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సర్వే పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా బోరజ్, భీంపూర్, తాంసి మండలాల్లోని భూసేకరణ పురోగతిపై క్షేత్రస్థాయిలో సర్వేయర్లు, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భూమి కోల్పోతున్న రైతులకు సంబంధించిన పరిహారం చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, ఏడీ ప్రభాకర్, ఎస్-ఎల్ఆర్, బోరజ్, భీంపూర్, తాంసి తహశీల్దార్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**జైనూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

సిర్పూర్ (యు) మండలం దేవుడ్పల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఇళ్లను ప్రత్యక్షంగా పరిశీలించి పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.పేదలకు గృహం అనే కలను నెరవేర్చాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సక్రమంగా వినియోగించుకొని ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అధికారులు కూడా పనులపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ ప్రజలతో మాట్లాడిన సుగుణక్క, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిజంగా అర్హులైన వారికి చేరేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలులబ్ధిదారులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధిలో ముందుండాలి

**కడెం, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

గ్రామపంచాయతీ అభివృద్ధిలో మహిళా ప్రజాప్రతినిధులు ముందుండాలని ఎంపీడీవో సునీత అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉపసర్పంచ్ లకు మరియు వార్డు సభ్యులకు శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. గ్రామపంచాయతీలో పాలన వ్యవహారాలు గ్రామపంచాయతీ చట్టంపై ఐదు రోజులుగా శిక్షణ తరగతులు నిర్వహించామని ఇందులో నేర్చుకున్న విషయాలన్నీ గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.





బెల్లంపల్లి, మార్చి 7 (ప్రభాత సమాచారం)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 17, 31, 32, 33 వార్డులలో చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సంపత్, చైర్ పర్సన్ దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్ సత్యనారాయణ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని

# పకడ్బందీగా అమలు చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత



శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, చిన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. 17వ వార్డులోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. అనంతరం రాంనగర్ ప్రాంతంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## విద్యాశాఖ అధికారి పదోన్నతి

మంచిర్యాల, మార్చి 7 (ప్రభాత సమాచారం)

శనివారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ వయోజన విద్యాశాఖ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారిగా ఉన్న అజ్మీర పురుషోత్తం నాయక్ నిజామాబాద్ జిల్లా వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొందినందులకు గాను వారిని అభినందిస్తూ..... వయోజన విద్యాశాఖ జిల్లా డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్ ఘనంగా సన్మానం చేయడం జరిగినది. డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన ఆజ్మీర పురుషోత్తం నాయక్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మరియు మంచిర్యాల జిల్లాలో అక్షరాస్యత పెరుగుదలకు ఎంతో కృషి చేయడమే కాకుండా, వయోజన విద్యాశాఖ ద్వారా ఎంతోమంది మహిళలకు స్వయం ఉపాధి కల్పించటం జరిగిందని, ఏజెన్సీ ప్రాంతాలలో 100% అక్షరాస్యతతో పాటు ఓరియంటేషన్ స్కిల్స్ కల్పించి నిరక్షరాస్యులకు ఆత్మవిశ్వాసం పెంపొందించారని అన్నారు.. జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని 100% శాతం అక్షరాస్యతను సాధించారని తెలిపారు.

## రైల్వే బ్రిడ్జ్ పనులను యుద్ధప్రతిపదికన పూర్తి చేయాలి



### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)

రైల్వే బ్రిడ్జ్ నిర్మాణల పనులను గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక ఓవర్, అండర్ రైల్వే బ్రిడ్ నిర్మాణాల పురోగతిపై సంబంధిత అధికారులకు స్థానిక శాసన సభ్యులు పాయల శంకర్ తో కలిసి ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్రిడ్జ్ నిర్మాణంలో ఇప్పటివరకు జరిగిన పనులను వివరాలపై సమీక్షించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. శాఖల మధ్య ఎటువంటి సమన్వయ లోపం లేకుండా పనులు సాగాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ఆదిలాబాదు శాసన సభ్యులు పాయల్ శంకర్ మాట్లాడుతూ.. బ్రిడ్జ్ పనులు ఆలస్యం కావడం వల్ల వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకుని పనుల వేగాన్ని పెంచాలని కోరారు. పనులకు సంబంధించి నిధుల కొరత లేకుండా చూస్తామని వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో స్రవంతి, ఆర్ అండ్ బి ఈఈ నర్సయ్య, ల్యాండ్ సర్వే ఎడి ప్రభాకర్, మున్సిపల్, రైల్వే, రెవెన్యూ, విద్యుత్, పోలీస్, ఇంజనీరింగ్ ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూల్ బస్సు బైక్ ఢీ

సోన్, మార్చి 7 (ప్రభాత సమాచారం)

సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామ శివారులో సరస్వతి కెనాల్ బ్రిడ్జి వద్ద శనివారం ఒక ప్రైవేట్ స్కూల్ బస్సు, బైక్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలయ్యాయి. వారిని వెంటనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మద్యం మత్తులో అతివేగంగా బైక్ నడిపిన గంగన్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపి తెలిపారు.





## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

చెన్నూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)

మంచిర్యాల జిల్లా చెన్నూర్ సమీపంలోని జైపూర్ అడవిలో మల్లన్న స్వామి గుడి వద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పానిగంటి స్వామి అనే వ్యక్తికి తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయగా, మంచిర్యాల 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వైద్యుని సూచన మేరకు క్షతగాత్రునికి ప్రథమ చికిత్స అందించి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## పెంచిన సిలిండర్ ధరలను తగ్గించాలి

నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)



కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై భారం మోపి విధంగా సిలిండర్ ధరలను పెంచిందని వెంటనే తగ్గించాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ డిమాండ్ చేశారు. శనివారం తిరుమలలో ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజలపై భారం మోపడం సరికాదన్నారు. వెంటనే సిలిండర్లను తగ్గించాలని లేనిపక్షంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు.



మంచిర్యాల, మార్చి 7 (ప్రభాత సమాచారం)

జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రి

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.



వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సాయికుంట ప్రాంతంలో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్





**ఆదిలాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మహిళా ఉద్యోగుల కోసం నిర్వహించిన వివిధ క్రీడా పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా మహిళా ఉద్యోగాలకు రన్నింగ్ రేస్, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ వంటి వివిధ రకాల క్రీడలను పోటీలు నిర్వహించడం జరుగుతుందని, విద్యాశాఖ, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శాఖ, వివిధ విభాగాల నుంచి మహిళా ఉద్యోగులు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని స్టేడియం వద్ద మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించే వేడుకల్లో బహుమతులు అందజేస్తామని వివరించారు. అనంతరం సీఎం కప్ పోటీలలో గెలుపొందిన విజేతలను కలెక్టర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మెడల్స్‌తో సత్కరించారు. ఈ పోటీల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మహిళా ఉద్యోగులతో కలిసి వివిధ క్రీడల్లో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మున్సిపల్ కమిషనర్ రాజు, డి.వై.ఎస్.ఓ. శ్రీనివాస్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, వార్డ్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.



## పట్టణ ప్రగతితో ప్రజల భాగస్వామ్యం

**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

నీట్ నిర్మల్.. స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ కావ్య గణేష్ చక్రవర్తి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళికస నిర్మల్ పట్టణంలో రెండవరోజు కొనసాగింది. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తిలు సిబ్బందితో కలిసి 26,28 వార్డుల్లో పర్యటించారు. పరిసరాల పరిశుభ్రత, తాగునీటి పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. తాము చేపట్టిన స్వచ్ఛ నిర్మల్ పట్టణం సంకల్పానికి ప్రజలు పూర్తిగా సహకరించాలని కోరారు. దోమల నివారణకు మున్సిపల్ శాఖ చర్యలు తీసుకుంటుందని, ఇంటి ముందు ఖాళీ స్థలాల్లో నీటి నిలకడ లేకుండా చూసుకోని పరిశుభ్రతకు పాటుపడాలన్నారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించొద్దని అధికారులకు సూచించారు. కాలనీలలో ఉన్న సమస్యలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్, కౌన్సిలర్లు గోపు గోపి, ఆకుల రామకృష్ణ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# శ్యాంపూర్‌లో మెగా వైద్య శిబిరం



**ఉట్నూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

మండలంలోని శ్యాంపూర్ పి హెచ్ సీ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్ర మంలో బాగంగా శనివారం మెగా వైద్య శిబిరం నిర్వ హించారు. ఈ శిబిరానికి ఆదిలాబాద్ రిమ్స్ నుండి స్త్రీ వైద్యం, ఎముకలు, కంటి, పంటి, చిన్న పిల్లలు, జనరల్ మెడిసిన్ ప్రత్యేక వైద్య నిపుణులు 6గురు పాల్గొన్నారు. మెగా వైద్య శిబిరానికి సుమారుగా 300లకు పైగా రో గులు వచ్చి వైద్య తీసుకున్నట్లు అందులో 30 మంది రోగులను అత్యవసర వైద్య సేవలు నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ కి రిఫర్ చేసినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆయన స్వ యంగా పరిశీంచారు. కలెక్టర్ వెంట జిల్లా డీఎం హెచీ నరేందర్, అడిషనల్ డీఎంహెచ్ ఓ మనోహర్, ఉట్నూర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ జాదవ్ ఉపేందర్, శ్యాం పూర్ పి హెచ్ సీ మెడికల్ ఆఫీసర్ సందీప్, వైద్య సిబ్బం ది తదితరులు ఉన్నారు.



## బాబు బడికి పోలేదా...?

## విద్యార్థిని పలకరించిన కలెక్టర్

**ఆసిఫాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

జిల్లా కలెక్టర్ కె. హరిత దాహేగాం మండల పర్యటనలో భాగంగా మార్గమధ్యంలో ఐనం గ్రామం వద్ద ఓ బాలుడు రోడ్డుపై కనిపించడంతో తన వాహనాన్ని ఆపి అతనిని ఆప్యాయంగా పలకరించారు. "బాబు బడికి వెళ్తున్నావా?" అని కలెక్టర్ ప్రశ్నించగా, ఆ బాలుడు బడికి వెళ్లడం లేదని తెలిపాడు. "ఎందుకు ఈరోజు బడికి వెళ్లలేదు?" అని కలెక్టర్ అడగగా, తన ఒంటిపై దురద సమస్య ఉండటంతోనే పాఠశాలకు వెళ్లలేదని బాలుడు చెప్పాడు.దీనిపై స్పందించిన కలెక్టర్ కె. హరిత విద్యార్థి ఆరోగ్యం గురించి తెలుసుకొని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ చదువుపై దృష్టి పెట్టాలని, విద్యతోనే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు.కలెక్టర్ చూపిన ఆప్యాయతతో బాలుడు ఆనందం వ్యక్తం చేశాడు.



### వ్యాపార సంస్థల సంఘాలు స్వచ్ఛందంగా

# సిసిటీవీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి

**సురక్షితమైన ఆదిలాబాద్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి - పట్టణం పూర్తిగా సీసీటీవీ నిఘాలో ఉండేలా ఏర్పాటు కృషి**

**నేరాలు లేని ఆదిలాబాద్ ఏర్పాటు కృషి - సమిష్టి కృషితో అభివృద్ధి, రక్షిత, భద్రత కలిగిన ఆదిలాబాద్ సాధ్యం.**


**ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులచే సమావేశం - ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణాన్ని మరింత సురక్షితంగా, నేరాల రహితంగా మార్చేందుకు సిసిటీవీ కెమెరాల ఏర్పాటు అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులచే పోలీసు ఎఆర్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి పట్టణంలోని వివిధ వ్యాపార సముదాయాలకు చెందిన 27 సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సురక్షితమైన ఆదిలాబాద్ నిర్మాణంలో వ్యాపార వర్గాలు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి వ్యాపార సంస్థ, దుకాణం, మార్కెట్ ప్రాంతాల్లో సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను ముందుగానే నిరోధించడమే కాకుండా, ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను త్వరగా గుర్తించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఆదిలాబాద్ పట్టణాన్ని పూర్తిగా సిసిటీవీ నిఘా పరిధిలోకి తీసుకురావడం లక్ష్యం అని తెలిపారు. ఇందుకు పోలీసు శాఖతో తాము స్వచ్ఛందంగా, ఇష్ట ప్రకారం వ్యాపార సంస్థలు, ప్రజలు అందరూ కలసికట్టుగా పనిచేయాలని కోరారు. దొంగతనాలు, నేరాలు, ఘోరాలు, అఘాయిత్యాలు వంటి సంఘటనలను అరికట్టడంలో సిసిటీవీ కెమెరాల పాత్ర అత్యంత ముఖ్యమని తెలిపారు. నగరంలోని ముఖ్య కూడళ్లు, మార్కెట్ ప్రాంతాలు, వాణిజ్య సముదాయాలు, వీధులు, కాలనీలలో సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల పట్టణం మొత్తం నిరంతర నిఘాలో ఉండి ప్రజలకు భద్రత పెరుగుతుందని వివరించారు. అదేవిధంగా వ్యాపార సంస్థల సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ తమ ప్రాంతాల్లో సిసిటీవీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని, వాటిని పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయడానికి సహకరించాలని సూచించారు. సమిష్టి కృషి, పరస్పర సహకారంతో అభివృద్ధి చెందిన, రక్షితమైన, భద్రత



కలిగిన ఆదిలాబాద్ పట్టణాన్ని నిర్మించడం సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కర్రె స్వామి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దినేష్ మటోలియా, ప్రతినిధులు, పట్టణంలోని వివిధ వ్యాపార సంఘాల నాయకులు, రిజర్వాయిన్స్ ఇన్స్పెక్టర్లు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### మూడు విడతల రైతు భరోసాను

# విడుదల చేయాలని బీఆర్ఎస్ ధర్నా

**దండేపల్లి, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేకిగా పనిచేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు అన్నారు. రైతు భరోసా ఇవ్వాలని కోరుతూ మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కేంద్రంలో శనివారం రైతులు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. మూడు విడతల రైతు భరోసాను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడు ఎకరాల లోపు మాత్రమే ఇచ్చి మిగతా రైతులకు అన్యాయం చేసిందన్నారు. ఎగ్గొట్టిన రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యే నాటికి రైతు భరోసా పూర్తిగా విడుదల చేయాలని లేని పక్షంలో నియోజకవర్గ రైతులతో కలిసి కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతులకు అన్యాయం జరిగితే బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, రైతుల కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తిప్పని లింగయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, అక్కల రవీందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొల్ల రాజమల్లు, ముద్దసాని తిరుపతి, ఆశెట్టి వెంకటరమణ, గొల్లపెల్లి అజయ్, అల్లంల సంతోష్, ఇసాకర్,నజీర్ భూమన్న, మల్లయ్య, పత్తిపాక శ్రీనివాస్, ఇప్ప సాయి, హరీష్, రాకేష్, తిరుపతి, ఇస్మాయిల్, స్వామి గౌడ్, కుమార్, తదితరులు ఉన్నారు.






### రైతులు అధిక దిగుబడినిచ్చే

# వంగడాలనే సాగు చేయాలి

**జన్నారం, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
రైతులు అధిక దిగుబడినిచ్చే వరి వంగడాలనే సాగు చేసుకొని అధిక లాభాలు పొందాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అంజిత్ కుమార్ రైతులకు సూచించారు. శనివారం ఆత్మ ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ద్వారా రైతులకు మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న కొత్త పంట రకాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల వ్యవసాయ శాఖ అధికారి అంజిత్ కుమార్ రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని రైతులకు వివిధ పంట రకాల సాగు విధానాలపై వివరించారు. ప్రస్తుతం మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న వరి రకాలైన వంటి రకాలు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చీడపీడలను తట్టుకుని అధిక దిగుబడి ఇస్తాయని రైతులకు తెలిపారు. రైతులు ఈ రకాల సాగును ప్రోత్సహించాలని సూచించారు. అలాగే మొక్కజొన్న పంటలో అధిక దిగుబడి సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని చింతగూడ రైతు వేదికలో నిర్వహించారు. రైతులు పాల్గొన్నారు.

# వైద్యశాలలో అపరిశుభ్రతపై కలెక్టర్ ఆగ్రహం

**ఆసిఫాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
పరిశుభ్రత అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. శనివారం దహెగాం మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో నెలకొన్న అపరిశుభ్రతను చూసి ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మీ ఇంట్లో అయితే ఇలాగే ఉంచుతారా? అని సిబ్బందిని ప్రశ్నించారు. ఆసుపత్రి పనితీరును, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వార్డులో, ఆసుపత్రి ప్రాంగణంలో చెత్తాచెదారం పేరుకుపోయి ఉండటం గమనించి స్వయంగాచీపురు పట్టి ఊడ్చారు. రోగులు కోలుకోవాల్సిన చోట ఇలాంటి అపరిశుభ్ర వాతావరణం ఉండటంపై అక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఆసుపత్రి పరిసరాలను పర్యవేక్షించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఉన్నతాధికారి హోదాలో ఉండి కూడా ఆమె స్వయంగా చీపురు పట్టి శుభ్రం చేయడం చూసి రోగులు, ఆసుపత్రి సిబ్బంది ఒక్కసారిగా విస్తుపోయారు. వేంటనే ఆమెతో కలిసి పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి

### రైతు భరోసాపై సంతకాల సేకరణలో మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
రైతు భరోసా పంపిణీ చేయాలంటూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ప్రభుత్వం యాసంగి పంటకు సంబంధించిన రైతు భరోసా వెంటనే పంపిణీ చేయాలంటూ ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలిలో మాజీ మంత్రి జోగు రామన్న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బంధు పథకాన్ని అవహేళన చేసినట్లు మాట్లాడారని ఆయన వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుబంధు నిధులను విడుదల చేయడంతోపాటు రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలన్నారు. పంటలు నష్టపోయి రైతుల ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు.



# రోడ్డు ప్రమాదాలను నివారించాలి


**ఆసిఫాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ కె హరిత అన్నారు. సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో శనివారం పోలీసు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, రహదారి, భవనాల శాఖ ఇంజనీరింగ్, నేషనల్ హైవే రవాణా, విద్యుత్ శాఖ, వైద్య, విద్య శాఖాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తరుచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వేగ నియంత్రణ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి వాహన దారుడు సీటు బెల్టు, ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో వాహనాల రద్దీ లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనాలు రోడ్డుపై పార్కింగ్ చేస్తున్నారని వాటి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాటిని తొలగించాలన్నారు. జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న గ్రామాలలో సర్కిల్ రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. రహదారి ప్రమాదాలు జరుగకుండా సంబంధింత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.

**గంజాయి రవాణాపై కఠినంగా వ్యవహరించాలి...**
జిల్లాలో గంజాయి సాగు, అక్రమ రవాణా చేసిన వారిపై కఠినంగా వ్యవరిం చా లని కలెక్టర్ కె హరిత అన్నారు. సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్‌డీఓ లోకేశ్వర్‌రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు, మ త్తు పదార్థాలను రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి సాగు జరగకుండా రెవెన్యూ, అటవీ, వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు, వాహన చోదకులకు గంజాయి మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. కళా బృందాల చేత గ్రామాల్లో విస్తృత ప్రచా రం నిర్వహించాలన్నారు. వాహనాల తనిఖీ ముమ్మ రంగా చేపట్టాలన్నారు. పాన్ టేలాలు, పాఠశాలల పరి సర షాపుల్లో తనిఖీ నిర్వహించాలని సూచించారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**దండేపల్లి, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరందగా ఉండాలని శనివారం దండేపల్లి మండలంలోని లింగాపూర్ ఆదర్శ పాఠశాలలో ఎస్సై తహసినోద్దీన్ అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.ప్రస్తుత సమాజంలో యువత డ్రగ్స్ పట్ల ఆకర్షితులవుతూ శారీరకంగా అనారోగ్యానికి గురవుతున్నారు. కొంతమందిలో మానసికంగా మార్పులు జరిగి విచక్షణ కోల్పోయి దొంగతనం,మర్డర్, హత్యాచారం, ఇతరులపై దాడికి దిగటం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ జైలు పాలు అవుతున్నారు. అటువంటి వ్యక్తులు కుటుంబానికి సమాజానికి అత్యంత ప్రమాదకరం. కావున రాబోవు తరం చెడు వ్యసనాల బారిన పడి సమాజానికి కంటకాలుగా తయారు కాకూడదంటే విద్యార్థి దశ నుండే మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కలిగి ఉండటం అత్యవసరం అని తెలిపారు. అంతేకాకుండా కల్తీ కల్లు, గంజాయి వంటివి వాడకం సమాజంలో విరివిగా ఉన్న నేపథ్యంలో పిల్లలు తమ చుట్టుపక్కల ఉన్న బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులలో ఎవరికైనా పైన తెలిపిన చెడు అలవాట్లు ఉంటే వాటి వలన ఎదుర్కొనే పరిణామాలను వివరిస్తూ వారిని వ్యసనాల నుండి దూరం చేసే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి మరే ఇతర మాదకద్రవ్యాలైన సేవించేవారు ఉంటే వారి సమాచారాన్ని తమకు అందించాలని అన్నారు, సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని వివరించారు.అనంతరం మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో

# భాగస్వాములు కావాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపు

**ఆదిలాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా సర్పంచ్ లకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక డీపీఆర్సి సమావేశ మందిరంలో నిర్వహించిన బోథ్, సోనాల, భీంపూర్, మావల మండలాల సర్పంచుల నాలుగో విడత శిక్షణా ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రజల ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో ఎదురయ్యే త్రాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను సక్రమంగా



వినియోగించుకుంటూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సర్పంచులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రమేష్, డివిజనల్ పంచాయతీ అధికారి ఫణీందర్ రావు, బోథ్ ఎంపీడీఓ రమేష్, మాస్టర్ ట్రైనర్లు మహేష్, నాలుగు మండలాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.





## 108 అంబులెన్స్‌లో ప్రసవం

**ఉట్నూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ రూరల్ మండలం దొండరి గూడకు చెందిన రాధాబాయి అనే గర్భిణీ గతరాత్రి పురిటి నొప్పులతో బాధపడుతూడటంతో కుటుంబీకులు 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే అంబులెన్స్ ఈఎంటి సంతోష్, పైలట్ రాజేష్ వెంటనే గ్రామానికి వెళ్లి గర్భిణిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు తీవ్రం అవడంతో అంబులెన్స్‌లోనే ప్రసూతి చేశారు. ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం రిమ్స్‌కు తరలించారు. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.

## ప్రజాపాలన ప్రగతి పనులు పరిశీలన

**లక్ష్మణచందా, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
గ్రామాల్లో ఉన్న పరిశుద్ధ సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలని ఎంపీఓ నసీరుద్దీన్ గ్రామ కార్యదర్శిలకు సర్పంచ్ సూచించారు. 99 రోజున ప్రణాళికలు భాగంగా శనివారం పిచర, ధర్మారం గ్రామాన్ని ఎంపీఓ సందర్శించారు. పోచమ్మ ఆలయం చెట్టు ఉన్న చెత్తాచెదారం దగ్గర ఉండి తీయించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని గ్రామ కార్యదర్శికి సర్పంచ్‌లకు సూచించారు. చమన్‌పెల్లి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమం గురించి గ్రామస్తులు కలిసి చర్చించారు. రాబోయే రోజుల్లో గ్రామంలో తీసుకుని చర్యల గురించి వివరించారు సర్పంచులు రాజేశ్వర్ ఆయా గ్రామాల్లో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**లక్షెట్టిపేట, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, హాజరు పట్టికలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం మరలా ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, అదనపు గదులు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మార్చురీ గది నిర్మాణ పనులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రి లోని రోగులతో మాట్లాడుతూ కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**ఆసిఫాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలల పరిసరాలను పరిశుబ్రంగా ఉంచాలని కలెక్టర్ కె. హరిత అన్నారు. శనివారం దహేగాం మండలంలోని ఐనం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ హరిత ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, టాయిలెట్లు, తరగతి గదులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను వారంలో ఒక సారి గ్రామ పంచాయతి మల్టీ పర్పస్ కార్మికులచే శుభ్రం చేయించాలని కలెక్టర్ అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్త కుండీలలో వేయాలన్నారు. టాయిలెట్ గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోదనతో పాటు మెను ప్రకారం మధ్యహ్న భోజనం అందించాలన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పై తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తరచుగా పాఠశాలకు రాని



విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం పాఠశాలలో అనేక మౌలిక వసతులు కల్పించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
సమాజం ఆర్థిక అభివృద్ధి సాధించాలంటే మహిళలు ఆర్థికంగా ఎదగాలని నిర్మల్ మున్సిపల్ చైర్ పర్సన్ అప్పల కావ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో తెలంగాణ డక్కన్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవం పాల్గొన్నారు. బ్యాంకులు మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రుణాలు అందిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు మహిళా సిబ్బంది పాల్గొన్నారు.



# సమస్యలు విని... పరిష్కారానికి మార్గం చూపి



**మంచిర్యాల, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్‌లోని కట్టకొమ్ము గుడిసెల ప్రాంతంలో శనివారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీలోని సమస్యలను విని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డివిజన్ వాసులు పలు సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. ఊరు శ్రీరాంపూర్ వద్ద బస్సులు ఆపకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని, ఎక్కువ సమయం మంచినీటి సరఫరా చేయాలని, విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతున్నాయని, వీధి లైట్లు వెలగడంలేదని, కొత్తవి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు చెప్పిన సమస్యలను విన్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని డివిజన్ల అభివృద్ధి, సౌకర్యాలను కల్పించడానికి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, 30 కార్పొరేటర్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌తో పాల్గొన్నారు.



## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

**ఆసిఫాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. శనివారం దస్నాపూర్ ప్రాంతంలోని 2, 3 వార్డుల్లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది కలిసి పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా దోమల నివారణ కోసం ఫాగింగ్ స్ప్రే చేయడంతో పాటు వీధుల్లో బ్లీచింగ్ పొడి చల్లించారు. కాలువలు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను శుభ్రం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకాష్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం ఎంతో అవసరమని చెప్పారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచి మున్సిపాలిటీకి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అహ్మద్, కౌన్సిలర్ గోవింద్, మున్సిపల్ కమిషనర్ గజానంద్ తదతరులు పాల్గొన్నారు.

## చదువుతోనే సమాజంలో గౌరవం



**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
నేటి సమాజంలో ఏ రంగంలోనైనా మహిళలు రాణిస్తున్నారని దానికి చదివే ప్రధాన కారణమని నిర్మల్ మున్సిపల్ చైర్పర్సన్ అప్పల కావ్య అన్నారు. శనివారం నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయపరంగా ఎదిగేందుకు చదువుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు అధికారులు ఉన్నారు.

## ఆకట్టుకున్న ప్రదర్శనలు

**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని చాణిక్య పాఠశాలలో శనివారం టాలెంట్ విస్టా విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్మల్ మున్సిపల్ చైర్ పర్సన్ అప్పల కావ్య జ్యోతి వెలిగించి ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులు సైన్స్ విజ్ఞానం వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేయగా ఆకట్టుకున్నాయి. ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంచుతాయని నిర్వాకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెంకట్ రెడ్డి, వైద్యులు చంద్రిక, ప్రమోదరావు ప్రభాకర్ శంకర్ హరీష్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమాలు



**జన్నారం, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా పచ్చదనం--పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామంలో పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమాన్ని సర్పంచ్ శ్రీ వాసాల నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి పరిసరాల్లో శానిటేషన్ పనులు చేయించడం జరిగింది. గ్రామంలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాల మరియు అంగన్వాడీ పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో బస్టాండ్ ఏరియాలో బ్లీచింగ్ పౌడర్ చల్లి చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. సర్పంచి జక్కు సుష్మ భూమేష్ పంచాయతీ ఈవో రాహుల్ పాల్గొన్నారు. తిమ్మాపూర్‌లో అంగన్వాడి కేంద్ర పరిసరాలను పరిశుభ్రం చేయించి, ఆ గ్రామ సర్పంచి గుగులవత్ సంగీత, పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మేక లావణ్య అంగన్వాడి టీచర్ జాడీ సంజీవరామ్ తో కలిసి పాల్గొన్నారు. సర్పంచి కళావతి పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇలా అన్ని గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను ఆయా గ్రామాల సర్పంచులు కార్యదర్శులు అధికారులు పాల్గొని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



**కాగజ్‌నగర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే ధ్యేయమని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. పట్టణంలోని గాంధీ చౌక్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల అభివృద్ధి కోసం ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కార్యక్రమంతో వివిధ సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. అధికారులు అత్యవసర పనులపై ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి సాయి, మున్సిపల్ చైర్ పర్సన్ షాహీన్ సుల్తానా, వైస్ చైర్ పర్సన్ అనిత, కమీషనర్ తిరుపతి, డీఈ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి...**
మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలరి ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కాగజ్‌నగర్ పట్టణంలోని పిల్లల ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ మాట్లాడారు. మున్సిపల్ చైర్ పర్సన్ షాహీన్ సుల్తానా మాట్లాడుతూ మహిళలు ఇంటికే పరిమితం కాకుండా విద్య, ఉద్యోగ, రాజకీయ, ఇతర రంగాల్లో ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనిత, మున్సిపల్ కమిషనర్ తిరుపతితో పాటు కౌన్సిలర్‌లు, మండల సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి

**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, మేనిఫెస్టో హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్థానిక ఎస్టీయూ భవన్ లో సంఘ జిల్లా అధ్యక్షుడు భూమన్న యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో "టీచర్లకు జీతాలు ఎక్కువగా ఉన్నాయి" అనే అంశాన్ని చేర్చడం అత్యంత విడ్డూరమని అన్నారు. నివేదికలో అనేక అభ్యంతరకరమైన అంశాలు ఉన్నాయని వాటిపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు. దాదాపు మూడేళ్ళుగా పీఆర్సీ, నాలుగు డిఏలు, పెండింగ్ బిల్లులు లేక ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



### ప్రజలకు సైబర్ పట్ల

## అవగాహన తప్పనిసరి

**సైబర్ నేరాల పట్ల ప్రజలకు జాగ్రత్తలు తప్పనిసరి**
**అమాయక ప్రజలు చైతన్యంగా ఉండాలి**
**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**ఆదిలాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
దేశవ్యాప్తంగా రోజురోజుకు సరికొత్త రీతులలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో, జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీసులు దానికి తగ్గట్టుగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను చైతన్యపరచడం జరుగుతుందని జిల్లా అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఈవారం జిల్లా సైబర్ కార్యాలయానికి 8 ఫిర్యాదులు అందాయని తెలియజేశారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ప్రజలు 1930 కి సంప్రదించాలి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయాలి. ఆర్థికపరమైన నష్టాలు జరిగిన వెంటనే బాధితులు గ్రహించి, ఫిర్యాదు చేసిన ఎడల పోగొట్టుకున్న డబ్బు బ్యాంకులలో ఆపి ఉంచే విధంగా చర్యలు జరుగుతాయని తెలిపారు. సైబర్ క్రైమ్ లో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని గంటలోపు ఫిర్యాదు చేసిన బాధితులకు పూర్తి న్యాయం జరిగే ఆస్కారం ఎక్కువ శాతం ఉన్నందున, మోసపోయినామని గ్రహించిన వెంటనే ఫిర్యాదులను త్వరగా నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఏఐ ఆధారిత వీడియో కాల్స్ తో, కరెంట్ అకౌంట్ తీసి ఇవ్వాలని ప్రతినెల కొంత డబ్బులు చెల్లిస్తామని ప్రజలను మోసం చేసి వారిని కేసుల బారిన పడేలా చేస్తూ ఉండడం, లాంటి ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాలలో ముఖ్యంగా డబ్బు అవసరం ఉన్నవాళ్లకు సైబర్ నేరగాళ్లు లోన్ ఆశతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులను అందజేస్తామని మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం డబ్బు చెల్లించాలి అంటూ మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. ఆన్లైన్ నందు ఫేక్ కస్టమర్ కేర్ నెంబర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయన్నారు. వీటన్నింటి పట్ల అప్రమత్తతో ఉండడం శ్రేయస్కరమని ప్రజలకు సూచనలు ఇచ్చారు.




# యష్ 'టాక్సిక్'.. రిస్క్ తప్పించుకోవాలంటే..

స్టార్ హీరో యష్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్. మాస్ ఎలిమెంట్స్, భారీ యాక్షన్ సన్నివేశాలతో తెరకెక్కుతున్న ఆ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో అంచనాలు పెరిగాయి. గీతా మోహన్ దాస్ దర్శకత్వంలో రూపొందుతున్న ఆ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. 2026 మార్చి 19వ తేదీన సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కావాల్సి ఉండగా, మేకర్స్ పలు కారణాల వల్ల వాయిదా వేశారు. అయితే టాక్సిక్ మూవీ.. యష్ కెరీర్ లోనే అత్యంత హై బడ్జెట్ ప్రాజెక్ట్‌గా నిలిచినట్లు తెలుస్తోంది. నటీనటులు, సాంకేతిక నిపుణుల రెమ్యూనరేషన్లు, భారీ యాక్షన్ సన్నివేశాలు, ప్రమోషన్ ఖర్చులు ఇలా అన్నీ కలిపి సుమారు రూ.500 కోట్ల బడ్జెట్ తో రూపొందించినట్లు సమాచారం. ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉండటంతో థియేట్రికల్ బిజినెస్ కూడా గట్టిగానే జరిగిందని తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల హక్కులను ప్రముఖ నిర్మాత దిల్ రాజు దక్కించుకున్నారు. తెలుగు హక్కులకు గాను సుమారు రూ.120 కోట్లకు ఒప్పందం కుదిరింది. అయితే ఇది అడ్వాన్స్ రూపంలో ఇచ్చి కమిషన్ బేస్ పై విడుదల చేస్తున్నట్లు తెలుస్తోంది. కర్ణాటకలో మాత్రం నిర్మాతలే స్వయంగా సినిమాను విడుదల చేయనున్నారు. తమిళనాడులో కూడా మూవీకి మంచి డిమాండ్ కనిపించడంతో ఏరియాల వారీగా పలువురు డిస్ట్రిబ్యూటర్లు హక్కులను సొంతం చేసుకున్నారు. కేరళలో కూడా సినిమాను భారీగా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. అక్కడ దాదాపు 350 నుంచి 400 స్క్రీన్లలో రిలీజ్ చేయనున్నట్లు సమాచారం. ఇక ఓవర్సీస్ మార్కెట్ లో సినిమాకు భారీ ధర పలికింది. విదేశీ హక్కులు సుమారు రూ.105 కోట్లకు అమ్ముడైనట్లు సమాచారం. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, ఇంగ్లీష్ సహా పలు భాషల్లో సినిమాను విడుదల చేయనున్నారు. ఏదేమైనా సినిమాకు సంబంధించిన ప్రీ రిలీజ్ బిజినెస్ సుమారు రూ.500 కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. దీంతో బ్రేక్ ఈవెన్ కావాలంటే కనీసం రూ.600 కోట్ల షేర్ సాధించాల్సి ఉంటుంది. గ్రాస్ కలెక్షన్ల పరంగా చూస్తే దాదాపు రూ.1200 కోట్లకు పైగా వసూళ్లు రావాల్సి ఉంటుంది. అంతటి రేంజ్ లో వసూళ్లు సాధించడమంటే మామూలు విషయం కాదని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయితేనే ఆ రేంజ్ లో వసూళ్లు వస్తాయి. దానికి తోడు థియేట్రికల్ ఒప్పందాల్లో చాలా వరకు రిఫండబుల్ డీల్స్ ఉన్నాయని సమాచారం. అంటే సినిమా ఫలితం ఆశించిన స్థాయిలో రాకపోతే నిర్మాతలపై ఆర్థిక భారం పడే అవకాశం ఉంది. కాబట్టి మూవీ బ్లాక్ బస్టర్ అవ్వకపోతే పెద్ద రిస్కే. దీంతో టాక్సిక్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో అనేది ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.



## రణవీర్ సింగ్ రివెంజ్ మోడ్

రణవీర్ సింగ్ హీరోగా, ఆదిత్య ధర్ దర్శకత్వంలో రూపొందిన ధురంధర్ సిరీస్ రెండో భాగం 'ధురంధర్ 2: ది రివెంజ్' ట్రైలర్ తాజాగా విడుదలయ్యింది. ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, ఆర్. మాధవన్, అక్షయ్ ఖన్నా, సారా అర్జున్ నటించారు. ట్రైలర్ ప్రారంభంలో మొదటి భాగంలోని సీక్వెన్స్ కనిపిస్తుంది. ఒక విమానంలో టెర్రరిస్ట్ హిందూ సమాజాన్ని "దరిసినవారు" అని ఉద్దేశపూర్వకంగా త్రోసాడు. దీన్ని ఆర్జున్ మాధవన్ కర్తృత్వంలోని అజయ్ సన్యాల్ గమనిస్తాడు. తర్వాత ట్రైలర్‌లో రహ్మాన్ డకైట్ (అక్షయ్) మరణం తర్వాత ల్యారీపై ఎవరు హక్కు సాధిస్తారో తెలియని సందర్భాలు చూపించబడతాయి.మొదటి భాగం "ధురంధర్" డిసెంబర్ 5న విడుదలై, 836 కోట్లు (ఇండియా నెట్) కలెక్ట్ చేస్తూ బ్లాక్‌బస్టర్ హిట్టుగా నిలిచింది. స్టైలైజ్డ్ యాక్షన్, సంగీతం ముఖ్యంగా ప్రశంసలు పొందగా, కొన్ని విమర్శలు కూడా రియల్ ఈవెంట్స్ మిక్స్ చేసి అతి జాతీయవాద కథనం నింపారని వచ్చాయి. సినిమాను జ్యోతి దేశ్‌పాండే (జియో స్టూడియోస్), ఆదిత్య ధర్, లోకేష్ ధర్ (B62 స్టూడియోస్) ప్రొడ్యూస్ చేస్తున్నారు. "ధురంధర్ 2: ది రివెంజ్" మార్చి 19న థియేటర్లలో విడుదల కానుంది. మార్చి 18 నుండి ప్రీ-వ్యూస్ కూడా మొదలవుతాయి.



సెన్సేషనల్ హిట్ 'గబ్బర్ సింగ్' తర్వాత పవన్ కల్యాణ్ - హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంపై ఫ్యాన్స్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే ఇందులో నుంచి వచ్చిన అప్డేట్స్ ఆకట్టుకోగా.. ప్రమోషనల్ కంటెంట్‌తో మరింతగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు మేకర్స్. ఇదిలా ఉంటే.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాశీ ఖన్నా 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. 'నా కెరీర్‌లో తొలిసారిగా, పూర్తి కథ కూడా వినకుండానే నేను ఒక సినిమాకు ఓకే చెప్పాను. అదే ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమాతో పవన్ కల్యాణ్ గారితో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం కూడా నాకు లభించింది. ఆయనలో ఒక ప్రత్యేకమైన స్వాగ్ అండ్ ఔరా ఉంది.. దానిని నిజంగా వివరించలేము.. ప్రత్యేకంగా అనుభూతి చెందే విషయం అది' అంటూ చెప్పుకొచ్చింది.

## పవన్ స్వాగ్ చూసి ఫిదా అయిపోయా

# మహిళలు.. మహారాణులు..!

## నేడు ప్రపంచ మహిళా దినోత్సవం



**స్త్రీ అంటే ఆదిపరాశక్తిగా భావిస్తారు.. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని చెబుతారు.. ప్రస్తుత సమాజంలో మహిళలు వివిధ రంగాల్లో పురురుషులతో సమానంగా పోటీ పడుతున్నారు. కొన్ని రంగాల్లో వారిని మించిపోతున్నారు. సమాజంలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉన్నప్పటికీ కొన్ని చోట్ల పరాభవం తప్పడం లేదనే విమర్శలున్నాయి.. ప్రభుత్వాలు సైతం మహిళా అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నప్పటికీ సమాజంలో అక్కడక్కడా పాతుకుపోయిన కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు వారిని వెనక్కి నెట్టేస్తున్నాయి.. దీనికి తోడు మహిళలు, కళాశాలకు వెళ్లే అమ్మాయిలపై జరుగుతున్న దారుణాలు మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయి.. దీంతో కొన్నిచోట్ల అమ్మాయిలను బయటకు పంపాలంటే తల్లిదండ్రులు జంకుతున్నారే తప్ప వారిలో ధైర్యాన్ని నూరిపోసి ఉత్సాహాన్ని నింపే ప్రయత్నం చేయడం లేదు.. ఆడవాళ్లపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు కొత్త చట్టాలు వస్తున్నప్పటికీ అనుకున్న మేరకు ఫలితాలు ఇవ్వడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా... మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి విజయగాథలను ఓ సారి మననం చేసుకుందాం.**

- **మహిళా దేవోభవ.. 'ఆమె'కు అండగా రేవంత్ సర్కారు**
- **సర్కారు ప్రోత్సాహంతో దూసుకెళ్తున్న వనితలు**
- **నిర్ణయాత్మక శక్తిగా మహిళామణులు**
- **అన్ని రంగాల్లోనూ రాణిస్తున్న అతివలు**
- **'ఆమె'కు అండగా రేవంత్ సర్కారు**
- **ఆడవారి కోసం మానవీయ పథకాల అమలు**
- **పాలనలో పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**
- **జాతీయ స్థాయిలో రాణిస్తున్న ఉమ్మడి ఆదిలాబాద్ బిడ్డలు**
- **నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

ఆమె.. సమాజానికి మాతృమూర్తి. పాలనలో చైతన్య దీప్తి. అన్ని రంగాల్లో నిర్ణయాత్మక శక్తి. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ ఇప్పుడు అన్నింట్లోనూ దూసుకెళుతున్నది. పురుషాధిపత్యాన్ని సవాల్ చేస్తూ సగౌరవంగా నిలబడుతున్నది. సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నది. రేవంత్ సర్కారు చేయూతతో అతివలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో విశేషంగా రాణిస్తున్నారు. స్థానిక సంస్థల పీఠాలను అధిష్టించి పాలనలో తమదైన ముద్ర వేస్తున్నారు. ఉన్నత కొలువులను సాధించి నిర్ణయాత్మక శక్తిగా నిలుస్తున్నారు. విద్య, వైద్య, వ్యాపార, క్రీడా రంగాల్లో సత్తాచాటుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన పలువురు జాతీయ స్థాయిలో ఆదిలాబాద్ జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఎంతో మంది మహిళలు రాజకీయాల్లో రాణిస్తున్నారు. వివిధ రంగాల్లో విజేతలుగా నిలిచిన మహిళల ప్రస్థానంపై అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం ఎప్పటి మాదిరే ఈసారీ అంతర్జాతీయంగా మహిళా దినోత్సవ నిర్వహణ తేదీ మార్చి ఎనిమిది. నిజానికిది శ్రామిక వనితలకు సంబంధించింది. శారీరకం, మానసికం ఏదైనా శ్రమే. ఆ రీత్యా చూసినప్పుడు, దీనికి శతాధిక సంవత్సరాల ఘనచరిత ఉంది. మహిళలకైనా, పురుషులకైనా చైతన్య దృక్పథం, హక్కుల అవగాహన ప్రధానం. ఈ రెండూ ఉన్నప్పుడే ఇంటా బయటా గెలుపు సుసాధ్యమవుతుంది. తాను జాగృతమై తోటివారినీ చైతన్యపరిచినప్పుడే ముందడుగు. ఎదుటి వ్యక్తి హక్కులకు భంగం కలిగించకుండా, తన హక్కుల్ని తాను కోల్పోకుండా మెలిగినప్పుడే పురోగతి. వీటిని సమన్వయం చేసుకోవడంలోనే మహిళాశక్తి దాగుంది. రాజకీయ స్వతంత్రత, ఆర్థిక సమానత, నిస్వార్థ ప్రభుత, ద్వేషరహిత జాతీయత ఉంటేనే దేశం రాణిస్తుంది. లేకుంటే దుర్బలమై క్షీణిస్తుంది. ఇప్పటికిప్పుడు మనకు కావాల్సిందీ మనమంతా కోరుకోవాల్సిందీ ఇంకా చర్చోపచర్చల్ని కాదు, ఇంకెంతో ఆచరణని. మాటల మూటల్ని కట్టి పెట్టి, చేతలు మొదలు పెడితేనే దినోత్సవానికి సార్థకత.

**కెప్టెన్ లక్ష్మీ సెహెగల్‌తో మొదలై..**

వనితల జాగృతికి భారత్‌లో మూలకేంద్రం గుజరాత్. అక్కడే కెప్టెన్ లక్ష్మీసెహగల్, మరికొందరు నేతలుగా శ్రామిక సంఘం మొదలైంది. అటు తర్వాత పని పరిస్థితులు ఎప్పటికప్పుడు మరింతగా మెరుగవుతూ వచ్చాయి. అంతకుముందు ఎప్పుడో రష్యన్ శ్రామిక మహిళల ఆందోళన రాజ్యాధికారాన్నే ఓడించింది. తదుపరి ప్రభుత్వం ఓటుహక్కును అనుమతించింది. మహిళలు పోరు పతాక చేపట్టిన తేదీ అలనాటి గణన ప్రకారం మార్చి 8 కాబట్టే, అది అంతర్జాతీయత సంతరించుకుంది. అప్పటినుంచీ మన దేశంలోను ఉత్సవ నిర్వహణ జరుగుతున్నది. పాశ్చాత్య వైద్యంలో సుశిక్షణ అందుకున్న తొలి భారతీయ వనితారత్నం ఆనందీబాయి. అమెరికాకు మొదటగా ప్రయాణం చేసిన మహిళామణీ తానే. మొట్టమొదటి ఆటోరిక్షా సారథిగా పేరొందిన మరొక భారతీయురాలు షీలా. అంగవైకల్యం ఉన్నప్పటికీ ఆత్మవిశ్వాసంతో ప్రథ మంగా అత్యున్నత ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన పర్వతారోహకురాలు ఆరుణిమ. అంతరిక్షానికి చేరుకున్న భారతీయ సాహసి కల్పనా చావ్లా. తొలి మహిళా పోలీస్ అధికారిణిగా రికార్డు నెలకొల్పారు కిరణ్‌బేడీ. భారత వైమానిక దళానికి వన్నె తెచ్చిన పడతి అంజలి. వీరందరి స్ఫూర్తినేపథ్యం మహిళా దినోత్సవానికి శోభనిచ్చింది.

**బాధ్యత అందరిదీ...**

వనిత అనే పదం వయో విభాగానికే మితం కాదు. బాలిక, యువతి, మహిళ, వృద్ధురాలు అందరూ ఆ కోవవారే. ఇంట్లోని ఆడవారిని గమనించి, గుర్తించి, ఆదరించి, గౌరవించడం తెలిస్తే బయట కూడా అదే విధ మైన ప్రవర్తన ఉంటుంది. బాధ్యతల నుంచి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, అధికార, అనధికారులు ఎవరూ తప్పించుకోలేరు. ఒక స్త్రీ మూర్తి పట్ల ఏదైనా అపచారం జరిగిందంటే, స్పందన అత్యంత తీవ్రంగా ఉండి తీరాల్సిందే. ఇలా జరుగుతుందని తెలియదు, మేం అనుకోలేదు అని కన్నవాళ్లంటే సరి పోదు. మాకు తెలిసినంతవరకు బాగానే ఉండేవాడు, ఎందుకో ఇప్పుడిలా అని నిందితుడి బంధువులు, స్నేహితులు సన్నాయి నొక్కులు నొక్కితే కుదరదు. మాకూ చాలా బాధగా ఉందని ప్రజాప్రతినిధులు సంతాప సానుభూతులు తెలిపినంత మాత్రాన ఏదీ ఒరిగి పడదు. సామాజిక బహిష్కరణ, చట్టపరమైన కఠిన శిక్షలే మహిళలను నేరగాళ్ల నుంచి పరిరక్షిస్తాయి. ప్రసార సమాచార సాధనాలూ పడికట్టు పదాలను వదులుకోవాలి. అబల, నిర్భాగ్యురాలు, పాపం ఆడపిల్ల వంటి ఊకదంపుడు ప్రయోగాలు ఎంత త్వరగా మానితే అంత మంచిది.

**స్త్రీ ఎక్కడ పూజింపబడుతుందో ..**

'యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవత' అని ఆర్యోక్తి. దీనికి అర్థం ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని. కానీ దేవతగా కొలవాల్సిన స్త్రీ మూర్తిపై అత్యాచార సంస్కృతి నేటి పరిస్థితుల్లో ఆందోళన కలిగిస్తోంది. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం. విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారు. తాము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు దీటుగా విజయాలు సాధిస్తున్నారు. 'కార్యేషు దాసీ.. కరణేషు మంత్రీ.. భోజ్యేషు మాతా.. శయనేషు రంభా' అని కవి చెప్పినట్టుగా ప్రతి మగాడి విజయంలో స్త్రీ పాత్ర లేనిదే అతడికి మనుగడే లేదు. ఇక ఈ ఏడాది(2023) థీమ్ ఏంటంటే 'డిజిటల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ జెండర్ ఈక్వాలిటీ'. భారత్‌లో మార్చి 1 నుంచి 8వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతున్నాయి. మహిళా సాధికారత, లింగ సమానత్వంలో సాధించిన విజయాల కోసం పోరాడిన నారీ మణులకు నారీ శక్తి పురస్కారాలు అందజేస్తారు.

**సమానత్వం ఎక్కడుంది!**

ఆకాశంలో, అవకాశాల్లో సగం అన్నది నినాదంగా మిగలాల్సిందేనా? ఇది చెవికి ఇంపు కలిగించడమే తప్ప, నేత్రానందం ప్రసాదించే అవకాశమే లేదా? జనాభా లెక్కల ప్రకారం, పురుషులతో పోలిస్తే మహిళల సంఖ్య తక్కువన్నది ప్రపంచ స్థితి. స్త్రీలు ప్రవేశించని రంగం లేదని, నిపుణత కనబరచని పని లేదని పదే పదే చెప్పడం సరే. వారు నిలబడగలిగేలా చేస్తున్నామా, ఆత్మ విశ్వాసం కోల్పోకుండా చూస్తున్నామా? అన్నదే మన దేశంలో నాటికీ నేటికీ ప్రశ్న. స్త్రీలంటే అప్పటికీ ఇప్పటికీ చిన్నచూపే. విధి నిర్వహణ ప్రదేశాల్లో రక్షణ అంతంత మాత్రమే. శ్రమకు సరిపడా ప్రతిఫలం లభిస్తోందా అన్నది ఈనాటికీ సందేహాస్పదమే. కాకుంటే.. గతంలో కంటే వర్తమానంలో ప్రశ్నించే తత్వం పెరిగింది. సాధికారత గురించి మాట్లాడనివారు లేరు. మహిళలూ మీకు జోహార్లు అంటూ ఏటేటా కవితలల్లే వారికీ కొదవ లేదు. ఆకాశం, అవకాశం నినాదాల జోరు సరేసరి. టన్నుల కొద్దీ పదజ్ఞానం కన్నా, కొంతైనా ఆచరించి చూపడం మిన్న. అది సాకారమైనప్పుడే ఆడపిల్ల పెదవి మీద దరహాసం మెరుస్తుంది. ఇంటా బయటా మాటలు చేతలూ ఆమె కన్నీటికి కారణమైతే, జాతికి నిష్కృతి ఉండదు. ప్రాంతీయం నుంచి అంతర్జాతీయం దాకా ఇంతే.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పిలుపు

**ఉట్నూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

అన్ని వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఉన్నారు. శనివారం ఉట్నూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానేత అని కొనియాడారు. అతి పెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని మన దేశానికి అందించారని గుర్తు చేశారు. ఏప్రిల్ 14న ఇంద్రవెల్లి మండల కేంద్రంలో నిర్వహించే జయంతి ఉత్సవాలకు జిల్లాలోని విద్యార్థులు మేధావులు, దళిత సంఘాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు హాజరుకావాలని కోరారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కాడే ఉత్తం, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ నాయకులతో పాల్గొన్నారు.



## ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ మహిళా ఉద్యోగులకు సన్మానం



**కాసిపేట, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కాసిపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ మహిళా ఉద్యోగులకు సన్మానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ముత్యంపల్లి పాఠశాల ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ దేవరపల్లి పుష్పలత, ఉత్తమ వైద్యురాలిగా కాసిపేట పీహెచ్ సీ వైద్యాధికారిని మాడ దివ్య, ఉత్తమ రెవెన్యూ ఉద్యోగిగా తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ దుర్గం జయను సన్మానించారు. ఉత్తమ పంచాయతీ రాజ్ ఉద్యోగిగా ధర్మరావుపేట కార్యదర్శి పెద్ది అన్నపూర్ణ, ఉత్తమ పోలీస్ ఉద్యోగిగా కాసిపేట పోలీస్ స్టేషన్ ఉద్యోగి అజ్మీర రమాదేవిని శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, డిప్యూటీ తహసీల్దార్ నాగుల అంజయ్య, ఎంఈవో ముక్తవరం వెంకటేశ్వర స్వామి, ఎంపీవో శేక్ సఫ్దర్ అలీ, సూపరింటెండెంట్ అల్లూరి లక్ష్మయ్య, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీ నారాయణ, జూనియర్ అసిస్టెంట్ కోదాది తిరుపతి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంటం తిరుపతి, గౌరవాధ్యక్షులు చెట్టి శ్రీధర్, జనరల్ సెక్రటరీ కూకట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యం కోసం భాగస్వాములు కావాలి

**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**




వికసిత్ భారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని విద్యావేత్త విశ్వవిద్యాలయం వఘ ఈసీ మెంబర్–వి సత్యనారాయణ గౌడ్ అన్నారు. శనివారం వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2026 జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమం స్థానిక వశిష్ట డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీమతి అర్చన, జ్యూరీ సభ్యులు డా.ఖ గంగాధర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మురళి ఖంర్ ప్రొఫెసర్, డాక్టర్ రవి కుమార్ ాంర్ ప్రొఫెసర్ వఅస్త్ర, శశిరాజ్, అఖిలేష్ కుమార్ సింగ్, చీూా ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్ రవి పలు కళాశాలల ఉపన్యాసకులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు బహుమతులు అందించడం జరిగింది. వారు తదుపరి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు విజేతలైన వారికి బహుమతులు అందించారు.

## విధుల్లో నిర్లక్ష్యం.. ముగ్గురికి షోకాజ్ నోటీసులు

**బెజ్జూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దహెగాం మండల కేంద్రంలో శనివారం ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ క్రమంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన డేటా ఎంట్రీ ఆపరేటర్ రావుజీని విధుల నుంచి తొలగించినట్టు జిల్లా ఆరోగ్య వైద్యాధికారి సీతారాం తెలిపారు. మరో ముగ్గురు హెల్త్ అసిస్టెంట్ అభిలాష్, ఎల్టీ వినోద్, ఎల్టీ సంజీవ్‌లకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం షోకాజ్ నోటీసులు జారీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారి సీతారాం తెలిపారు.

## న్యూరోసర్జరీ ఎగ్జిట్ పరీక్షలో
# తాండూర్ వాసి విశిష్ట ప్రతిభ



**తాండూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రానికి చెందిన బండారి తిరుపతి న్యూరోసర్జరీ ఎగ్జిట్ పరీక్షలో విశిష్ట ప్రతిభ కనబరిచారు. శుక్రవారం వచ్చిన నీట్ ఫలితాల్లో ఆల్ ఇండియా 4వ ర్యాంక్, రాష్ట్ర స్థాయిలో 1వ ర్యాంక్ సాధించి సత్తాచాటారు. ప్రస్తుతం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని సిటీ న్యూరో సెంటర్‌లో కన్సల్టెంట్ న్యూరోసర్జన్ గా పనిచేస్తూ అడ్వాన్స్ బ్రెయిన్, స్పైన్ సర్జరీల్లో నిపుణుడిగా సేవలందిస్తూనే న్యూరోసర్జరీ ఎగ్జిట్ పరీక్షలు రాసి ర్యాంక్‌ను సాధించడం పట్ల మండల అధికారులు, నాయకులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, యువత అభినందనలు తెలిపారు. బండారి తిరుపతి ప్రాథమిక విద్యను తాండూర్‌లోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 1వ తరగతి నుంచి 6వ తరగతి వరకు , శ్రీ విష్ణు శివ నికేతన్ హైస్కూల్ 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుకున్నారు. అనంతరం బెల్లంపల్లి లోని ప్రగతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి 2009లో నిర్వహించిన ఈఎంసెట్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 72వ ర్యాంక్ సాధించడంతో పాటు భౌతిక శాస్త్రంలో రాష్ట్ర ప్రథమ స్థానం సాధించి ఎంబీబీఎస్ సీటు పొందారు. ఆ తరువాత కరీంనగర్‌లోని చల్మెడ ఆనందరావు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. అనంతరం నీట్ పీజీ పరీక్షలో ఎంఎస్ జనరల్ సర్జరీ సీటు సాధించి అదే కళాశాలలో పీజీ పూర్తి చేశారు. సీనియర్ రెసిడెంట్ గా పనిచేస్తూ సూపర్ స్పెషాలిటీ ప్రవేశ పరీక్షలకు సిద్ధమై నీట్ సూపర్ స్పెషాలిటీ పరీక్షలో అల్ ఇండియా స్థాయిలో 68వ ర్యాంక్ సాధించి హైదరాబాద్ లోని సిటీ న్యూరో సెంటర్‌లో డీఎన్‌బీ న్యూరోసర్జరీ రెసిడెన్సీలో చేరారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

## జైపూర్ ఏసీపీ వెంకటేశ్వరరావు

**చెన్నూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. జైపూర్ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. గత రెండు రోజుల క్రితం చెన్నూర్ ఇసుక క్వారీ నుంచి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆన్లైన్ డెలివరీ ఆర్డర్ తీసుకొని నిర్ణీత గడువు ముగిసిన తర్వాత ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న పదిమంది లారీ డ్రైవర్ల మీద కేసు నమోదు చేసి లారీలు సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. డెలివరీ అడ్రస్ నిర్మల్ పట్టణంలోని వేంగ్వాపేటకు ఇసుకను సరఫరా చేయకుండా జైపూర్, ఎస్టిపిపి వద్దే ఇసుకను అన్లోడ్ చేస్తే ఎక్కువ ధర వస్తుందని జైపూర్ లో అన్లోడ్ చేయడానికి ప్రయత్నించారు. ఇసుక క్వారీ ఇన్చార్జి బెల్లంకొండ భార్గవ్ రావు పోలీస్ స్టేషన్‌కు వచ్చి సంబంధిత లారీ డ్రైవర్లు మరియు యజమానులు తప్పుడు సమాచారం ద్వారా ఇసుకను లోడ్ చేసుకొని ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించేలా అలాగే ఇతర ప్రాంతాల్లో అధిక ధరకు విక్రయించడానికి ప్రయత్నించినట్లు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన పై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఇసుక లారీలను సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కేసులో బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఇసుకను అక్రమంగా రవాణా చేయడం లేదా డెలివరీ చేయాల్సిన ప్రదేశంలో కాకుండా ఇతర ప్రాంతాల్లో అన్లోడ్ చేయడానికి ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కాగజ్‌నగర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని గాంధీ పార్క్‌లో ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సందర్భంగా ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినో త్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ దండే విఠల్, సిడీడీఎంఏ హైదరాబాద్ నుండి ప్రత్యేక అధికారి సాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ షహీన్ సుల్తానా, వైస్ చైర్‌పర్సన్ డా. కొత్తపల్లి అనిత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.బి. రామాదేవి లను సన్మానించారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. మహిళా సాధికారత కేవలం ఆర్థికాభివృద్ధితోనే కాకుండా సామా జిక చైతన్యంతో కూడా సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవలని సూచించారు.

# సర్వైకల్ క్యాన్సర్ నివారణే లక్ష్యం

**నేటి నుంచి హెచ్‌పీవీ టీకాలు అందించేందుకు ఏర్పాట్లు పూర్తి**

**నిర్మల్ జిల్లాలో 7,541 మంది బాలికల గుర్తింపు**

**నెల రోజుల పాటు స్పెషల్ డ్రైవ్**

**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**

మహిళల్లో ప్రధానంగా వచ్చే సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ క్యాన్సర్) నివారణే లక్ష్యంగా హెచ్‌పీవీ టీకాను అందించేందుకు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ టీ కాను గతనెల 28న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీకాలు వేసే కార్యక్రమాన్ని జిల్లా ల్లో ప్రారంభించనున్నారు. నిర్మల్ జిల్లాలో నిర్మల్ ప్రభుత్వ ప్రధాన దవాఖానతో పాటు భైంసాలోని ఏరియా దవాఖాన, ఖానాపూర్, ముథోల్, నర్సాపూర్ (జీ)లో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో, నిర్మల్ పట్టణంలోని మెటర్నిటీ చైల్డ్‌కేర్ హాస్పిటళ్లలో 14 సంవత్సరాలు నిండి 15 ఏళ్ల వయస్సు లోపు బాలికలకు ఇవ్వనున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని పీహెచ్‌సీల పరిధిలో మొత్తం 7,541మంది బాలికలు ఉన్నట్లు గుర్తించారు. వీరందరికీ ఈ నెల 8 నుంచి హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిల్లో మా వైరస్) టీకాలు ఇచ్చేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు మెడికల్ ఆఫీసర్లతో పాటు సూపర్‌వైజర్లకు, ఇతర పారామెడికల్ సిబ్బందికి ఇప్పటికే ఈ టీకా పంపిణీపై శిక్షణ సైతం పూర్తి చేశారు. గతంలో ఈ టీకా ప్రధాన నగరాల్లోని కార్పొరేట్ దవాఖానల్లో మాత్రమే అందుబాటులో ఉండగా, ప్ర స్తుతం పేద, మధ్య తరగతి వర్గాలకు సైతం అందుబాటులోకి రావడం శుభ పరిణామమంటున్నారు.

**హెచ్‌పీవీ టీకాతో 95శాతం రక్షణ...**

ప్రపంచ వ్యాప్తంగా మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో 4శాతం వరకు ఈ సర్వైకల్ క్యాన్సర్లే ఉం టున్నాయని సర్వేలు చెబుతున్నాయి. హెచ్‌పీవీ వైరస్‌తో దీర్ఘకాలికంగా ఇన్ఫెక్షన్లు కలిగించి క్యాన్సర్‌కు దారితీస్తుందని, చిన్నా పెద్ద తేడా లేకుండా వస్తుందని తెలిపారు. ముఖ్యం గా చిన్న వయసులో వివాహం జరిగి, వ్యక్తిగత శుభ్రత లోపిస్తే ఈ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా 95శాతం వరకు రక్షణ ఇస్తుందని వైద్యులు వివరిస్తున్నారు. ఈ టీకా ను గర్భిణులు, అలర్జీ ఉన్నవారు, ఇప్పటికే హెచ్‌పీవీ టీకా తీసుకున్నవారు తిరిగి తీసుకోవద్దని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయితే ప్ర స్తుతం ఈ టీకాను నెల రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ కింద జిల్లాలోని 6 ప్రధాన దవాఖానలో అమలు చేస్తారు. ఆ తర్వాత మరో 60 రోజుల పాటు ఎంపిక చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సైతం ఈ టీకాను అందుబాటులో ఉంచుతారు. మూడు నెలల ప్రత్యేక కార్యక్రమం అనంతరం సాధారణ టీకా కార్యక్రమంలో భాగంగా ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే 14–15 ఏళ్ల లోపు వయస్సు గల బాలికలకు ఈ హెచ్‌పీవీ టీకాను వేస్తారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి



## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ - ప్రభుత్వ భూముల రక్షణకు ప్రత్యేక బృందాలు
## అక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు - ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి సమీక్ష

**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతున్న మౌలిక సదుపాయాల కల్పన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతిపై ఆమె సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పంచాయతీరాజ్, రహదారులు-భవనాల (=ఁడీ) శాఖల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, కల్వర్టులు, వంతెనల పనుల్లో జాప్యం చేయరాదని స్పష్టం చేశారు. ప్రతి పనిని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సూచించారు. అటవీ శాఖ అనుమతులతో ముడిపడి ఉన్న పనుల కోసం వెంటనే 'పరివేశ్' పోర్టల్‌లో దరఖాస్తులు సమర్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఖానాపూర్ పట్టణ పరిధిలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూముల రక్షణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సమగ్రంగా సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్కారు భూములను కబ్జా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని అధికారులను కోరారు. అటవీ క్లియరెన్స్ విషయంలో అధికారులు వేగంగా స్పందించాలని, అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం కావాలన్నా తాను చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. పనుల పురోగతిలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనుల విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలి



## గిరిజన సంక్షేమ శాఖ ఉప విద్యాధికారికి ఎమ్మెల్యే సూచన

**ఉట్నూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ ఐటిడిఏ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాల్లో బడిఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించి, వారి విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గిరిజన అభివృద్ధి సంస్థ విద్యా విభాగం ఉపవిద్యాధికారి గొడం చందన్ కు సూచించారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఉప విద్యాధికారి చందన్, ఐటిడిఏ ఏపీవో ఆత్రం భాస్కర్‌లు మర్యాదగాపూర్వకంగా ఎమ్మెల్యే ను కలిశారు. ఈ సందర్భంగా వారితో ఎమ్మెల్యే మాట్లాడుతూ... అదిలాబాద్ జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను తరచూ తనిఖీలు చేస్తూ గిరిజన విద్యార్థులకు విద్య సక్రమంగా అందేవిధంగా చూడాలని అన్నారు. ఐటీడీఏ పరిధిలోని పి.వి.టి.జి గిరిజనుల అభివృద్ధికి కొలం గిరిజన గ్రామాలను సందర్శించి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఏపీవో ఆత్రం భాస్కర్ కు సూచించారు. కొలం, తోటి గిరిజనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పనులు పూర్తయ్యేలా గిరిజనులకు సూచనలు సలహాలు ఇవ్వాలని అన్నారు. పి.వి.టి.జి గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి తన దృష్టికి తీసుకు వస్తే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే వారితో పేర్కొన్నారు.

## స్వయంగా చీపురు పట్టి ఊడ్చిన కలెక్టర్

**ఆసిఫాబాద్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ హరిత వైద్యాధి కారులను ఆదేశించారు. వైద్యం కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించి, రోగులకు సమయానికి చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు మరియు వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రుల్లో పరిశుభ్రత, మందుల లభ్యత, వైద్యుల హాజరు వంటి అంశాలపై అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కలెక్టర్ పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా చీపురు పట్టి చెత్తను శుభ్రం చేశారు.





# రైతు అభ్యుదయమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసమే పనిచేస్తుందని వారి అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికనందు శనివారం వ్యవసాయ యంత్రీకరణ పథకం రాయితీపై నియోజకవ ర్గంలోని ఖానాపూర్, కడెం, దాస్తురాబాద్,పెంబి, మండలం లోని 41మంది రైతులకు వ్యవసాయ యాత్రీకరణ పథకం ద్వారా వ్యవసాయం యంత్రాలు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ రంగంలో టెక్నాలజీకి సంబంధించిన యంత్రాలను పంపిణి చేయడానికి ముందుకు సాగుతుంది అని పేర్కొన్నారు. రానున్న రోజులో రైతులు టెక్నాలజీ యంత్రాలతో వ్యవసా యం చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ లో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా అర్హులైన రైతులకు సబ్సిడీ ద్వారా అందజేయడం జ రుగుతుందన్నారు .రాష్ట్ర ప్రభు త్వం రైతుల సంక్షేమం కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభ్యున్న తకు కృషి చేస్తుంది అని ఎమ్మెల్యే తెలిపారు.. అనంతరం మండలంలోని ఇక్బాల్ పూర్ గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశంనకు ఎమ్మెల్యే హాజరై పాల్గున్నారు. అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా గ్రామ పంచాయతీ భవనం కోసం భూమి పూజ చేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ రెడ్డి లక్ష్మీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగేలా భూషణ్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, ఏడిఏ సుజాత, ఏవో నవీన్,అధ్యక్షులు దోనికేని దయానంద్, పట్టణ అధ్యకులు కౌన్సిలర్ నిమ్మల రమేష్, కౌన్సిలర్ రాజురా సత్యం, కాంగ్రెస్ నాయకులు గౌర్రె గంగాధర్, జమ్మల్, అంకం రాజేందేర్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నిర్మల్ నూతన అడిషనల్ కలెక్టర్

**నిర్మల్, మార్చి 7 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్‌ను నిర్మల్ లోకల్ బాడీస్ నూతన అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసిన పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు కు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అబివృద్ధికి కలిసి పనిచేద్దాం అన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY